

19 వ వసంతంలోకి ...

# సూర్య

www.suryaa.com

ఏలూరు జిల్లా
పశ్చిమ
గోదావరి జిల్లా

ఆదివారం,25 జనవరి 2026

8 పేజీలు


### సమస్యలు పరిష్కారానికి

## ప్రజా దర్బార్ చక్కని వేదిక

- ప్రతి ధరఖాస్తును అధికార్లు బాధ్యతతో పరిష్కరించాలి
- రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి



**చాట్రాయి,మేజర్‌న్యూస్:** చాట్రాయి యంపిడివో కార్యాలయ ప్రాంగణంలో శనివారం నూజివీడు నియోజకవర్గ స్థాయి ప్రజాదర్బార్‌ను రాష్ట్రగృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాలశాఖ మంత్రికొలుసుపార్థసారథి నిర్వహించారు. నూజివీడు నియోజకవర్గంలో నాలుగు మండలాలు నుండివచ్చిన ప్రజలు నుండి అర్జీలను స్వీకరించి,సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. కొన్ని సమస్యలను అధికార్లు దృష్టికి తీసుకువచ్చి అక్కడికక్కడే పరిష్కరించారు. కొన్ని అర్జీలు క్షేత్రస్థాయిలోకిఅధికారులు వెళ్ళి పరిశీలించి పరిష్కారం చూపాలని, జఠిలమైన సమస్యలు ఏమైనా ఉంటే నాదృష్టికి తీసుకురావాలని అధికార్లుకు ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ

- తరువాయి 2లో..

### అమ్మవార్ల జాతరతో

## ఊరునిండింది - భక్తి పొంగింది

- నేడు గంగానమ్మ జాతర తొలిదశ - రేపటితో ముగింపు - బంధువులుతో నిండిన ఇళ్ళు - ఏలూరు నగరంలో అంక్షలు
- కొర్ల బండి ఊరేగింపుకు రెండు లక్షల మంది అంచనా - అటు భీమవరంలో మావుళ్ళమ్మ ఉత్సవాలు







**ఏలూరు,సూర్య ప్రతినిధి :** ఉమ్మడి పశ్చిమలో జాతర ఫీవర్. పూనకాలు లోడింగ్. ఏలూరు నగరంలో గంగానమ్మ జాతర ఏడేళ్లకోసారి నిర్వహిస్తున్నారు. తూర్పువీధి జాతరఆదివారం, సోమవారంలలో రెండు రోజులపాటు అత్యంత ఆర్భాటంగా జరగనుంది. ఈ నేపథ్యంలో ఏలూరులో ప్రతి ఇంట్లో బంధువులు సందడితో నిండింది. ఆదివారం బంధు,మిత్రులకు విందుతో పాటు సాంప్రదాయం మేరకు నూతన వస్త్రాలు అందిస్తారు.ప్రతి కుటుంబం తమకు అత్యంత సన్నిహిత కుటుంబాలను ఆహానించారు. ఆదివారం ఒక్కరోజే 'స్పెషల్'గా ఉంటుంది.ప్రతి కుటుంబం తప్పనిసరిగా నాటు కోడి,మేక, గొర్రెలును గంగానమ్మ అమ్మవారికి సమర్పిస్తారు. ఏలూరులో సుమారు 15 వేలకు పైగా కోళ్లు,వెయ్యి లోపు మేక, గొర్రెలను మొక్కుబడి చెల్లిస్తారని అంచనా.ప్రస్తుత డిమాండ్ దృష్ట్యా కోడి కోసి, శుభ్రం చేసేవారిని ముందుగా బుక్ చేసుకున్నారు. శనివారం అర్ధరాత్రి నుంచి వేటలు కొనసాగుతాయి. తూర్పు వీధి పరిధిలోకి వచ్చే ప్రాంతాల్లో ఇప్పటికే కికిరిసాయి.

**- సోమవారం కొర్ల బండి ఊరేగింపు -** సోమవారం ఉదయం నుంచి అర్ధరాత్రి వరకు తూర్పువీధి గంగానమ్మను సాగనంపే కార్యక్రమం జరగనుంది.కొర్ల బండిలో సాగేఊరేగింపు కార్యక్రమంకు రెండు లక్షల మంది హాజరవుతారాని పోలీస్ అంచనా వేస్తున్నారు.అందుకే సోమవారం ఏలూరు నగరమంతా భారీ పోలీస్ బందోబస్తు

- తరువాయి 2లో..

### యువత భాగస్వామ్యంతోనే 'వికసిత్ భారత్'

## సాకారం

- కేంద్ర సహాయమంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ
- విశాఖపట్నంలో 392 మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందజేత



**విశాఖపట్నం/భీమవరం,మేజర్‌న్యూస్ :** ప్రధానమంత్రి నరేంద్రమోదీగారి నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం ఉపాధి కల్పనకు ఉద్యోగాల సృష్టికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమలశాఖ సహాయమంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ అన్నారు. శనివారం విశాఖపట్నం పోర్ట్ అథారిటీలో సి.ఐ.ఎస్.ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన 18వ 'రోజ్ గార్ మేళా' కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ నుండి వివిధ విభాగాలకు ఎంపికైన 392 అభ్యర్థులకు

- తరువాయి 2లో..

## జాతరలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలి



- పోలీసులకు ఐజి అశోక్ కుమార్, జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ ఆదేశం
- బందోబస్తు ఏర్పాట్లు పరిశీలించిన ఉన్నతాధికారులు

**ఏలూరు,మేజర్ న్యూస్ :** తూర్పు వీధి శ్రీ గంగమ్మ తల్లి జాతర ఈ నెల 25,26 తేదీలలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగ కూడదు అని ఏలూరు రేంజ్ ఐజి జివిజి అశోక్ కుమార్ ,జిల్లాఎస్పీ కె.ప్రతాప్ శివకిషోర్ ఏలూరు

- తరువాయి 2లో..

## పరిశుభ్రత ముందుగా మన ఇంటి నుండే ప్రారంభం కావాలి

- స్వర్ణాంధ్ర - స్వచ్ఛఆంధ్రలో జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి





**ఏలూరు,మేజర్‌న్యూస్ :** పరిశుభ్రత ముందుగా మన ఇంటి నుండే ప్రారంభం కావాలని, అప్పుడే గ్రామం,జిల్లా,రాష్ట్రం, దేశంసంపూర్ణ పారిశుద్ధ్యంగా రూపొందుతుందని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి పిలుపునిచ్చారు.స్వర్ణాంధ్ర - స్వచ్ఛఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం స్థానిక సత్రంపాడులోని 22వ డివిజన్‌లో ఇంటింటికీ వెళ్లి పరిసరాల పరిశుభ్రత, స్వచ్ఛఆంధ్ర కార్యక్రమంపై ప్రజలకు తెలియజేసారు.జీరో గ్యాప్ శానిటేషన్ కార్యక్రమం గురించి ప్రజలకు వివరించి కరపత్రాలను పంపిణీ చేశారు. వారి ప్రాంతంలో పారిశుద్ధ్య పరిస్థితులు ఎలా ఉన్నాయి , నగరపాలక పారిశుద్ధ్య సిబ్బంది ప్రతీ రోజు శుభ్రం చేస్తున్నారా, లేదా , ప్రతీ రోజూ ఇంటింటికి వచ్చి తడి, పొడి చెత్తలను సేకరిస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత ప్రతీ ఒక్కరి జీవితంలో భాగం కావాలన్నారు.

- తరువాయి 2లో..

## 10 విద్యార్థుల ఉత్తీర్ణత శాతాన్ని పెంచేందుకు చర్యలు

- విద్యాశాఖ అధికారులు,ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి



**ఉండి,మేజర్‌న్యూస్ :** వచ్చే మార్చి నెలలో జరగనున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు సందర్భంగా వందరోజుల కార్యాచరణపై డిప్యూటీ ఎంఈఓ, ఎంఈఓలు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సబ్జెక్టు టీచర్లు, ఒకేషనల్ టీచర్లతో శనివారం ఉండి జిల్లా పరిషత్ పాఠశాల స్వామి వివేకానంద సమావేశ మందిరం నందు నిర్వహించిన సబ్జెక్టు టీచర్స్ కాంప్లెక్స్ సమావేశంకు జిల్లాకలెక్టర్ చదలవాడ నాగరాణి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మున్ని మండలం పరిధిలోని జిల్లా పరిషత్ పాఠశాలల్లో చదువుతున్న పదవ తరగతివిద్యార్థులహాజరు,విద్యార్థుల విద్యా ప్రమాణాలుపై పాఠశాలల వారీగా సమీక్షించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మార్చి నెలలో 10వ తరగతి

- తరువాయి 2లో..

# జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా ర్యాలీ



**పెదవేగి మేజర్ న్యూస్:** జాతీయ బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకుని సెయింట్ జోసెఫ్ దంత వైద్య కళాశాల, ప్రజారోగ్య దంత వైద్య విభాగం ఆధ్వర్యంలో శనివారం అవగాహన ర్యాలీ నిర్వహించబడింది. ఈ ర్యాలీ దుగ్గిరాల గ్రామం నుంచి సెయింట్ జోసెఫ్ దంత వైద్య కళాశాల వరకు సాగింది, ఈ కార్యక్రమంలో కళాశాల కారస్పాం డెంట్ రేవరెండ్ ఫాదర్ జి. మోసెస్ , ప్రిన్సిపాల్ డా. ఎన్.స్లీవ రాజు ముఖ్య అతిథులుగా పాల్గొని విద్యార్థు లను ఉద్దేశించి ప్రసంగించారు. బాలికల హక్కులు, విద్య ఆరోగ్యం మరియు సమానత్వం పట్ల సమాజంలో అవగాహన పెంచాల్సిన అవసరాన్ని వారు తమ ప్రసంగాల్లో పేర్కొన్నారు.ప్రజారోగ్య దంత వైద్య విభాగాధిపతి డా. ఎం. పవనా సంధ్య ర్యాలీకి మార్గదర్శకత్వం వహించారు. ఈ ర్యాలీలో మొత్తం 150 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులందరూ చేతుల్లో ప్లకార్డులు పట్టుకొని "బాలికను రక్షించండి – భవిష్యత్తును సృష్టించండి" వంటి నినాదాలను నినదిస్తూ ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చారు. ఈ ర్యాలీ బాలికా సాధికారతపై అవగాహన కల్పించడంలో కీలక పాత్ర పోషించిందని నిర్వాహకులు తెలిపారు.



## పెదపాడు ఎస్ఐగా శ్రీను బాధ్యతల స్వీకారం

**పెదపాడు, మేజర్ న్యూస్ :** పెదపాడు ఎస్సైగా శనివారం ఆర్. శీను ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. పెదపాడు పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతిభద్రతలు పరిరక్షించేందుకు తాను కృషి చేస్తానని ఉద్యోగ బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఆర్ శ్రీను తెలిపారు పెదపాడు స్టేషన్ పోలీసు సిబ్బంది ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు.

# 10 విద్యార్థుల ఉత్తీర్ణత శాతాన్ని పెంచేందుకు చర్యలు

మొదటిపేజి తరువాయి

పబ్లిక్ పరీక్షలు జరగనున్న దృష్ట్యా విద్యాశాఖ అధికారులు,పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థుల ప్రస్తుత ప్రగతి, విద్యార్థులు వెనుకబడి ఉన్న సబ్జెక్టులలో పురోగతి సాధించేందుకు ప్రత్యేక దృష్టిపెట్టాలన్నారు. పదవ తరగతి పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించేందుకు ప్రత్యేక శిక్షణ తరగతులు, మోడల్ పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. చదువులో వెనుకబడి ఉన్న విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి,వ్యక్తిగత శ్రద్ధతో బోధన అందించాలని ఆదేశించారు.ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు,విద్యాశాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి జిల్లాను రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించేలా కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థులు ముఖ్యంగా బాలికలు డ్రాప్ ఔట్స్ లేకుండా చూడాలన్నారు.స్థానిక శాసనసభ్యులు చొరవతో ఉండి జిల్లా పరిషత్ పాఠశాలకు మెరుగైన వసతులను కల్పించడం జరిగిందని,కానీ విద్యా ప్రమాణాలలో జిల్లాలో వెనుకబడి ఉండడం కనిపిస్తుందన్నారు.పెద్ద పుల్లేరు గ్రామంలో ముగ్గురు పిల్లలను బడికి పంపకుండా వారి తండ్రి నిర్లక్ష్యం చేస్తున్నారని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురాగా ప్రతి ఒక్కరికి చదువుకునే హక్కు ఉందని, వెంటనే సంబంధిత వ్యక్తికి నోటిసుజారీ చేసి ఆ పిల్లలను బడిలో గాని, వసతి గృహంలో గాని ఉంచి చదువు కొనసాగించేలా చూడాలని ఎంపీడీవోను ఆదేశించారు. ముగ్గురిలో ఒక పాప పదవ తరగతి పరీక్షలు రాయాల్సి ఉందని ఆ పాప కచ్చితంగా పరీక్షలు పాస్ అయ్యేలా విద్యా బోధన చేయాలని ఆ పాఠశాల హెచ్ఎం ను ఆదేశించారు. విద్యార్థి ఆరో తరగతి నుండి ఏ సబ్జెక్టులో వీక్‌గా ఉన్నారు గమనించి ఆ సబ్జెక్టు నందు ఆరు నుండి తొమ్మిదవ తరగతి వరకు ప్రత్యేక శ్రద్ధ కనబరిస్తే పదవ తరగతి ఉత్తీర్ణతలో అడ్డంకులు ఉండవని సూచించారు. తొలుత కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి శనివారం ఉదయం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి, జిల్లాలోని ఎంఈఓలు,పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో పదవ తరగతి విద్యార్థులకు వంద రోజులు కార్యాచరణ అమలుపై తీసుకుంటున్న చర్యలు, విద్యా ప్రమాణాలు పై మండలాల వారీగా జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఇ.నారాయణ,ఎంపీడీవో శ్రీనివాసరావు,ఉండి జెడ్పీ స్కూల్ హెచ్ఎం వై.రామలక్ష్మి,ఎంఈఓలు వన్అండ్‌టు,ఉండి మండలంలోని హెడ్మాస్టర్లు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# పరిశుభ్రత ముందుగా మన ఇంటి నుండే ప్రారంభం కావాలి

మొదటిపేజి తరువాయి

ఇంటి పరిసరాలలో ఎటువంటి పారిశుధ్య సమస్యఉన్నా జీరో గ్యాప్ శానిటేషన్ పత్రాలలో సూచించిన ఫోన్ నెంబర్‌కి ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చని, వెంటనే సమస్య పరిష్కారానికిచర్యలుతీసుకుంటారన్నారు.పర్యావరణాన్ని పరిరక్షించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి సారించాయని, పర్యావరణానికి కీడు చేసే ప్లాస్టిక్ వినియోగాన్ని ప్రతీ ఒక్కరూ నియంత్రించాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్వర్ణ ఆంధ్ర –స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. కలెక్టర్ వెంట నగరపాలక సంస్థ కమీషనర్ ఏ.భాను ప్రతాప్, తహసీల్దార్ గాయత్రి, నగరపాలక సంస్థ సిబ్బంది ,ప్రభృతులు పాల్గొన్నారు.

# జాతరలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలి

మొదటిపేజి తరువాయి

గంగానమ్మ దేవాలయములో ఏర్పాటు చేసిన సదుపాయాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి,అధికారులకు ఆలయ కమిటీ సభ్యులకు దిశా నిర్దేశం చేసిన ఐజి. నగరం తూర్పు వీధిలోని ప్రసిద్ధ శ్రీ గంగమ్మ తల్లి జాతర ఈనెల 25,26తేదీల్లో జరగనున్న నేపథ్యంలో, భక్తుల అధిక సంఖ్యలో హాజరు అవుతారు అని భక్తులు రక్షణ మరియు సౌకర్యార్థం ఏర్పాట్లులనుక్షేత్ర స్థాయిలో ఏలూరు రేంజ్ ఐజి జివిజి అశోక్ కుమార్,జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివకిషోర్‌తో కలిసిపర్యటించారు.ఆలయ పరిసరాల ను పరిశీలించిన ఆయన, బందోబస్తు,ట్రాఫిక్ నియంత్రణపై అధికారులకు ఆదేశాలుజారీ చేశారు.జాతర ముగింపు రోజుల్లో భక్తుల రద్దీ విపరీతంగా ఉండే అవకాశం ఉన్నందున, ఎక్కడా తోపు లాటలు జరగకుండా పటిష్టమైన క్యూలైన్లు ఏర్పాటు చేయాలని సూచిం చారు. వృద్ధులు, మహిళలు ,చిన్నారులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడాలన్నారు. అమ్మవారి ఊరేగింపు సమయం లో నగరంలో సామాన్య ప్రజలకు ట్రాఫిక్ అంత రాయం కలగకుండా ముందస్తుగా ట్రాఫిక్ మళ్లింపు చర్యలు తీసుకోవాలని, ట్రాఫిక్ విభాగం అధికారులను ఆదేశించారు. జాతర కమిటీ సభ్యులు, రెవెన్యూ, మున్సిపల్ , వైద్య ఆరోగ్య శాఖల అధికారులతో పోలీస్ యంత్రాంగం సమ న్వయం చేసుకోవాలని కోరారు. ముఖ్యంగా భక్తుల కోసం అత్యవసర వైద్య శిబిరాలు,తాగునీటి సదుపాయం జాతర కమిటీ సభ్యులు కల్పించాలన్నారు.జాతర ముసుగు లో మద్యము సేవించి అల్లర్లకు పాల్పడేటటువంటి వారిని ముందుగానే గ్రహించి తగిన చర్యలు తీసుకోవాలని మఫ్టీలో పోలీసులను రంగంలోకి దించాలని, డ్రోన్ కెమెరాల సీసీ కెమెరాల ద్వారా నిరంతరం నిఘా ఉంచాలని అధికారు లకు స్పష్టం చేశారు.ప్రజలకు,కమిటీ సభ్యులకు విజ్ఞప్తి జాతర కమిటీ సభ్యులు,భక్తులు పోలీసులకు పూర్తి సహకారం అందించాలని ఐజి కోరారు. నిబంధనలు పాటిస్తూ, క్రమశిక్షణతో అమ్మ వారిని దర్శించుకొని పండుగను ఆనందంగా ప్రజలు జరుపు కోవాలని ఆయన ఆకాంక్షించారు.ఈ క్షేత్రస్థాయి పరిశీలనలో జిల్లా పోలీసు ఉన్నతాధికారులు, ట్రాఫిక్ పోలీసులు,జాతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.ఐజితో పాటు డీఎస్పీడి శ్రావణ్ కుమార్,ఎస్ బి ఇన్స్పెక్టర్ మల్లేశ్వర రావు,ఏలూరు 1 టౌన్ ఇన్స్పెక్టర్ సత్య నారాయణ, ఎస్ఐ సుధాకర్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కారానికి ప్రజా దర్బార్ చక్కని వేదిక

మొదటిపేజి తరువాయి

ప్రజా సమస్యలు పరిష్కారానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, పాలనలో ప్రజలు భాగస్వామ్యం అత్యంత ముఖ్యమని ఈసందర్భంగా మంత్రి తెలిపారు. ప్రజలతో నేరుగా మమేకమై సమస్యలు తెలుసుకోవడం ద్వారా వేగవంతమైన పరిష్కారాలు సాధ్యమవుతాయని అన్నారు. ప్రజాసమస్యలు పరిష్కారానికి రాష్ట్ర ముఖ్యమంత్రితో పాటు రాష్ట్ర మంత్రులు, శాసనసభ్యులు క్రమం తప్పకుండా ప్రజా ప్రజాదర్బార్ లు నిర్వహించి రికార్డుస్థాయిలో సమస్యలు పరిష్కారం అవుతున్నాయని, ప్రజలంతా సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ప్రతి సోమవారం జిల్లా కలెక్టరు కార్యాలయంతో పాటు అన్ని మండలాలు తహశీల్దార్ల కార్యాలయంలో పిజిఆర్ యస్ ద్వారా అర్జీలు తీసుకుని పరిష్కారాలు చేస్తున్నారని తెలిపారు. రెవెన్యూ సంబంధించిన అనేక సమస్యలు ఉన్నాయని వాటిని దృష్టిలో పెట్టుకుని జిల్లాలో పిజిఆర్ యస్ కార్యక్రమంతో పాటు అన్ని మండలాలు కవరు అయ్యేలా రెవిన్యూ క్లినిక్లు ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుందని తెలిపారు. ప్రజా సమస్యలు పరిష్కారానికి కూటమి ప్రభుత్వం అత్యంత బాధ్యత తీసుకుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో తహశీల్దారు జి.బద్రు, యంపిడివోలు పి.ఏసు బాబు, బి.ఏ. సత్యనారాయణ, వివిధ శాఖలు అధికారులు, ప్రజాప్రతినిధులు, మండల ప్రముఖులు, కూటమి నాయకులు, మండల ప్రజలు హాజరయ్యారు.

## అమ్మవార్ల జాతరతో ఊరునిండింది - భక్తి పొంగింది

మొదటిపేజి తరువాయి

ఏర్పాటు చేస్తున్నారు. నగరం లో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. భీమవరం నుంచి వచ్చే వాహనాలు ను జాలిపూడి మీదుగా రాకపోకలకు వీలుగా మళ్ళించారు. జిల్లా ఎస్పీ శివ కిషోర్ స్వయంగా పర్యవేక్షణ చేస్తున్నారు. ఎమ్మెల్యే బడేటి చంటి ఇప్పటికే జాతర నిర్వాహకులకు సూచనలు చేశారు. ఈ జాతర లో కొర్ల బండి ప్రధాన ఆకర్షణ. సంప్రదాయం ప్రకారం ఈ బండిని కొన్నేళ్లు గా ఒకే కుటుంబం తయారు చేస్తుంది.ఈ నేపథ్యంలో కొర్ల బండి లో అమ్మవారలను ఉంచి సాగే రూట్ మ్యాప్ ను ఇప్పటికే ప్రకటించారు.

– భీమవరంలో మావుళ్ళమ్మ జాతర –భీమవరం లో మావుళమ్మ జాతర ఘనంగా సాగుతోంది. ఈనెల 13 నుంచి వచ్చే నెల 13 వరకు మావుళ్లమ్మ ఉత్సవాలు జరుగుతాయి. నెల పాటు సాంస్కృతిక కార్యక్రమాలు కొనసాగుతాయి. ఇప్పటికే ప్రతి రోజూ మావుళ్లమ్మ దర్శనం కోసం వచ్చే భక్తులు సంఖ్య భారీగా పెరి గింది. భీమవరం పట్టణంలో సరికొత్త వాతావరణం నెలకొంది.

## యువత భాగస్వామ్యంతోనే 'వికసిత్ భారత్' సాకారం

మొదటిపేజి తరువాయి

కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ నియామక పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18వ రోజ్‌గార్ మేళాలో దేశవ్యాప్తంగా 45 ప్రాంతాలలో 61,000 మందికి పైగా యువతకు నియామక పత్రాలు అందిస్తున్నామని, ప్రధాని నరేంద్ర మోదీ 2022 అక్టోబర్ 22న ఈ చారిత్రక కార్యక్రమాన్ని ప్రారంభించారని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వంలోని వివిధ మంత్రిత్వ శాఖలు, విభాగాలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను 'మిషన్–మోడ్'లో అత్యంత వేగంగా, పారదర్శకంగా భర్తీ చేస్తున్నామని, గత రెండేళ్లలో 11 లక్షలకు పైగా యువతకు ఉపాధి కల్పించడం జరిగిందని శ్రీనివాస వర్మ అన్నారు.విశాఖపట్నంలో నియామక పత్రాలు అందుకున్న వారిలో అత్యధికంగా రక్షణ,సాయుధ దళాలకు ఎంపికైన వారు ఉండటం గర్వకారణమని ఆయన కొనియాడారు. ముఖ్యంగా సి.ఐ.ఎస్.ఎఫ్ కు 200 మంది, సి.ఆర్.పి.ఎఫ్ కు 103 మంది, అలాగే అస్సాం రైఫిల్స్,ఐ.టి.బి.పి, బి.ఎస్.ఎఫ్, ఎస్.ఎస్.బి వంటి విభాగాలకు ఎంపికైన జవాన్లను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. జవాన్ల త్యాగాలు వెలకట్టలేనివని, వారి సంక్షేమమే ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యతని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సి.ఐ.ఎస్.ఎఫ్ ఉన్నతాధికారులు, ప్రభుత్వ ఉద్యోగాలు పొందిన అభ్యర్థులతో పాటు వారి కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బాల్య వివాహాల నిషేధ,బ్రూణ హత్యల చట్టంపై అవగహన



**నర్సాపురం,మేజర్‌న్యూస్ :** జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా రాయిపేటలో ఉన్న ఎస్.ఎన్.ఎస్ మున్సిపల్ హై స్కూల్ నందు న్యాయ సేవాధికారసంస్థ నిర్వహించిన న్యాయ అవగాహన కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు యు.పెద్దిరాజు అధ్యక్షత వహించగా బార్ అసోసియేషన్ కార్యదర్శి వి.సూర్య ప్రకాశరావు ముఖ్య అధితిగా పాల్గొని మాట్లాడుతూ ప్రతి విద్యార్ధి బాల్య వివాహాల నిషేధ చట్టం,బ్రూణ హత్యల చట్టం,వాటి పరిణామాలు,శిక్షలు గురించి,ఇంటిలోని పెద్దలను, గురువులను గౌరవించాలని,ప్రతి ఒక్కరు భవిష్యత్తులో మంచి పదవుల్లో ఉండాలని విద్యార్థులను ఆశీర్వదించారు. మండల విద్యాశాఖాధికారి బి. పుష్పరాజ్యం మాట్లాడుతూ బ్రూణ హత్యలను అరికట్టి, బాలికలకు సమాన అవకాశాలు,సురక్షితమైన వాతావరణాన్ని కల్పించాలనే ఉద్దేశంతో స్త్రీ శిశు సంక్షేమ శాఖ 2008,జనవరి 24ను జాతీయ బాలికల దినోత్సవంగా ప్రకటించింది.మహిళా పోలీసు అధికారి జయలక్ష్మి మాట్లాడుతూ సోషల్ మీడియాకు ప్రభావితం కాకుండా చదువుపై దృష్టి సారించి ఉన్నత ఉద్యోగాలను చేపట్టాలని,తెలియని వ్యక్తులతో పరిచయాలు పెందుకోవడం భవిష్యత్తు ను నాశనం చేసుకోవడమేనని,పోక్సో చట్టంపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ప్యానెల్‌న్యాయవాదులు కె.చిట్టి పద్మజ ,కె.శిరీష,ఉపాధ్యాయులు,పారా లీగల్ వాలంటీర్లు రత్నా సాగర్, వరలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.తదనంతరం మహిళలు అన్ని రంగాల్లో ప్రావీణ్యం సాధించినట్లుగా విద్యార్థులు ప్రదర్శించారు.

## బాల్య వివాహాల నియంత్రణపై అవగాహన సదస్సు





**మొగల్తూరు,మేజర్‌న్యూస్ :** మొగల్తూరు ప్రాజెక్టు ఎల్.బి చర్ల సెక్టార్ పరిధిలోని బాల్య వివాహ్ ముక్త భారత్ 100 రోజుల ప్రణాళికలో భాగంగా సారవ గ్రామంలో మొగల్తూరు ప్రాజెక్ట్ ఆఫీసర్ సీడీపీఓ బి.ఊర్మిళ అధ్యక్షతన బాల్య వివాహాలుపై అవగాహన కల్పించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో సీడీపీఓ ఊర్మిళ మాట్లాడుతూ బాల్యవివాహాల చేసుకోవడంవల్లకలుగు దుష్ప్రయోజనాలు,విధించబడే శిక్షలుపోక్షాచట్టం లైంగికవేధింపులుగూర్చి సర్పంచులకు, ఎంపిటిసి లకు,పురోహితులకు, పాస్టర్లకు, ఖాజీలకు, సిమ్‌పిఓ కమిటీ సభ్యులకు, గ్రామ ప్రజలకు వివరించడం జరిగింది.తద్వారా బాల్య వివాహ రహిత గ్రామంగా మార్చుటానికి అందరూ కృషి చేయాలని తెలియచేయడం అయినది.ఈ కార్యక్రమంలో సూపెర్వైసోర్ సిహెచ్.దుర్గా భవాని గ్రామ పెద్దలు అంగన్వాడీ కార్యకర్తలు శ్రీ లక్ష్మి,నాగలక్ష్మి, భవాని మహిళా సంరక్షణ కార్యదర్శి,సిమ్ పిఓ కమిటీ సభ్యులు, ఎంఎల్‌హెచ్‌పి,ఎఎన్‌ఎం మహిళలు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ బాలికల దినోత్సవం



**పోడూరు,మేజర్‌న్యూస్:** పోడూరు మండలం మట్టపర్రు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలనందు జాతీయ బాలికల దినోత్సవం కార్యక్రమంను ఐసిడిఎస్ పాలకొల్లు సెక్టార్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు ప్రతి సంవత్సరం జనవరి 24న జరిగేజాతీయ బాలికలదినోత్సవం సందర్బంగా విద్యార్థుల సంరక్షణ,విద్యా హక్కులులపై వారికి అవగాహన కల్పించారు.

ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు డి.వెంకటేశ్వర రావు, పంచాయితి సెక్రటరీ ఎం.ఎస్ కిషోర్,ఐసిడిఎస్ సూపర్వజర్ హేమతులసి, అంగన్ వాడి టీచర్స్, కిశోర బారికలు పాల్గొన్నారు.

# మాలల సంక్షేమ భవన్ ప్రారంభించిన ఎంపి,ఎమ్మెల్యే



**ఏలూరు,మేజర్ న్యూస్:** ప్రజల కోసం పనిచేసే విషయంలో కూటమి ప్రభుత్వ ప్రజాప్రతినిధులెవ్వరూ వెనక్కి తగ్గరని, తాము చేయాలనుకున్న మంచిని చేసే తీరుతారని ఏలూరు ఎంపి పుట్టా మహేష్ కుమార్, జిల్లా టిడిపి అధ్యక్షులు, ఎమ్మెల్యే బడేటి చంటి స్పష్టం చేశారు. అదే ఆలోచనతో అవసరమైన మేరకు నిధులు మంజూరు చేస్తున్నట్లు వారు వెల్లడించారు. ఏలూరులో 32వ డివిజన్ జన్మభూమి పార్క్ సమీపంలో ఎంపి గ్రాంట్స్ నుండి మంజూరైన 20లక్షల రూపాయల నిధులతో నూతనంగా నిర్మించనున్న మాలల భవన్ మల్టీపర్పస్ హాల్ నిర్మాణ శంకుస్థాపనా కార్యక్రమం శనివారం అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఏలూరు ఎంపి పుట్టా మహేష్ కుమార్, టిడిపి జిల్లా అధ్యక్షులు,ఎమ్మెల్యే బడేటి చంటిలు,విజయవాడ జోన్ 2 ఆర్టీసీ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. తొలుత వారికి ఆత్మీయ స్వాగతం లభించింది. అనంతరం శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపి పుట్టా మహేష్ కుమార్ మాట్లాడుతూ ప్రజల ధనాన్ని ప్రజా సంక్షేమం కోసం, వారి అభివృద్ధి కోసం కేటాయించడం ఎంతో ముఖ్యమని, దాన్ని సక్రమంగా వినియోగించే రీతిలో అనేక కార్యక్రమాలను చిత్తశుద్ధితో నిర్వహిస్తున్నామని చెప్పారు. ఆ అవకాశాన్ని ప్రజలంతా సద్వినియోగం చేసుకుంటూ అభివృద్ధి సాధించాలని ఆయన ఆకాంక్షించారు. ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ మాలల భవన్ నిర్మాణానికి తనవంతు సాయం అందించేందుకు ముందుకొచ్చిన ఎంపి పుట్టా మహేష్ కుమార్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఆయనకు ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గంపై ఎంతో బాధ్యత, ప్రత్యేకమైన ప్రేమ ఉన్నాయనడానికి ఇదొక ఉదాహరణ అని ఎమ్మెల్యే చంటి పేర్కొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర మాలల ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి ఆంజనేయులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎస్‌సి లకు ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని ఏలూరు ఎమ్మెల్యేలు ఎస్‌సి మాల భవనానికి గ్రాంట్స్ ఇవ్వడంమే కాక సొంత సొమ్మును ఇచ్చి మాలల పట్ల వారికి ఉన్న అభిమానాన్ని చాటారన్నారు. ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ సెల్ జిల్లా డైరెక్టర్ పులవర్తి డేవిడ్ ,ఎస్సీ సంఘాల నాయకులు మెండెం సంతోష్ కుమార్, గుసుపూడి రవి, జక్కుల బెనర్జీ, పళ్ళెం ప్రసాద్, పాము శామ్యూల్, మేరుగు సత్యనారాయణ,దాసరి రమేష్ బాబు, దాసరి నాగేంద్ర,కొండబాబు తదితరులు పాల్గొన్నారు.

## బలవన్మరం చెందిన సుధాకర్ కుటుంబానికి న్యాయం చేయాలి



**జంగారెడ్డిగూడెం, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ డయాలసిస్ థెరపిసుట్టుల యూనియన్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రివద్ద ఇటీవల బలవన్మరణం చెందిన డయాలసిస్ థెరపిస్ట్ ఎం.సుధాకర్ కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ,పూర్తి స్థాయిలో విచారణ జరపాలని కోరారు. సుధాకర్ బలవమరణాన్ని తీవ్రంగా ఖండిస్తూ నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ కె.విజయశేఖర్, రాష్ట్రప్రధానకార్యదర్శి ఎస్‌కె రహీమ్ మాట్లాడుతూ పిపిపి కంపెనీల కారణంగా టెక్నీషియన్‌లు పడుతున్న ఇబ్బందులను వివరించారు. జిల్లా అధ్యక్షులు సాకా సురేష్ మాట్లాడుతూ ప్రభుత్వం తరుపున మృతుని భార్యకు ఉద్యోగం ఇప్పించాలన్నారు. ఎఐటియుసి మండల గౌరవ అధ్యక్షులు జె.వి.రామరాజు,జిల్లా గౌరవఅధ్యక్షులు కె.ఎస్.చంద్ర శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## తీవ్రంగా గాయపడిన వ్యక్తి కుటుంబానికి నిత్యావసరాలు వితరణ



**భీమడోలు,మేజర్ న్యూస్ :** గుండుగొలను గ్రామంలో ఆక్వారంగ కార్మికులు ప్రమాదవశాత్తు తీవ్రంగా గాయపడి వెన్నుముక విరిగి మంచానికే పరిమితమైన నేపథ్యంలో ఆ కుటుంబాన్ని ఆదుకునేందుకు దాతలు ముందుకు రావడం అభినందనీయమని,స్థానిక సామాజిక కార్యకర్త టి.సుమన్ బాబు తెలిపారు. ఇటీవల కాలంలో ఆక్వా ఉత్పత్తుల ఎగుమతి సందర్భంగా లారీకి మోకులు కడుతున్న అమేన్ లారీ పైనుంచి కిందకి పడ్డారు. ఈ సంఘటనలో ఆయన వెన్నుముక విరిగింది. మంచానికే పరిమితమయ్యారు.చికిత్సతో పాటు, కుటుంబ పోషణకు సైతం ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి నెలకొంది.ఈ నేపథ్యంలో సామాజిక కార్యకర్త సుమన్ బాబు సామాజిక మాద్యమం ద్వారా. తెలియజేశారు. ఆయన విజ్ఞప్తి మేరకు ఇప్పటికే కొంతమంది దాతలు స్పందించారు. కొంత మేరకు ఆర్థిక సహాయాన్ని నేరుగా బాధిత కుటుంబానికి వివిధ రూపాల్లో అందజేశారు.

ఇదే క్రమంలో గుండుగొలను శ్రీ విద్యాలయ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ జి.సురేష్. స్పందించారు. ఆపద లో ఉన్నవారికి చేయూత ఇవ్వడం అందరి భాధ్యత అనే లక్ష్యం మేరకు అమెన్ కుటుంబానికి నాలుగు నెలలకు సరిపడా రేషన్,బియ్యం, నిత్యావసర వస్తువులు ఇతరాలతో కూడిన భారీ సహాయాన్ని శనివారం భాదిత కుటుంబ సబ్యులకు అందజేసారు.వారిని పరామర్శించారు. తమ వంతు సహకారాన్ని కొనసాగిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు కరస్పాండెంట్ వితరణను కొనియాడారు.

## ఇంటి లింకు డాక్యుమెంట్లు పోయినవి

అంగలకుర్తి శాంతి అనే నేను,నా భర్త అంగలకుర్తి నాగేశ్వర రావు (లేటు)గుంటూరు నగరంలోని స్తంభాలగరువు గ్లూకోజ్ కంపెనీ సమీపంలో **2-12-19/ఏ** డోర్ నెంబర్లో గల **41.5** చదరపు గజాల ఇంటి స్థలంలో గల ఎసిసి రేకుల షెడ్డును యుద్ధం సత్యనారాయణ (లేటు) కుమారుడు, కుమార్తెల నుండి **2014**వ సంవత్సరంలో కొనుగోలు చేసియున్నారు.సదరు కొనుగోలుకు సంబంధించి యుద్ధం సత్యనారయణ (లేటు),తండ్రివీర్రాజు పేరుతో గల గుంటూరు రూరల్, నల్లపాడు రిజిస్ట్రేషన్ శాఖ కార్యాలయం నుండి తీసుకున్న లింకు డాక్యుమెంట్ నెంబర్ **2635/2008** ఈ నెల **20**వ తేదీన వ్యక్తిగత పనుల నిమిత్తం ఏలూరు వెళ్లిన సందర్భంలో జిరాక్స్ తీయించుకోవడానికి వెళుతుండగా పడి పోయినది. ఏలూరు నగరంలో ఎంతవెతికినా కనిపించలేదు. కనుక దొరికిన వారు అంగలకుర్తి శాంతి,గుంటూరు,

సెల్: **94407 12014** నెంబర్‌కు తెలుపగలరు

# ఎఐ ల్యాబ్‌ల ద్వారా టెక్నాలజీలో రాణించాలి






: ఎంపి పుట్టా మహేష్

**జంగారెడ్డిగూడెం,మేజర్‌న్యూస్:** జంగారెడ్డిగూడెం గద్దే లక్ష్మీ నరసమ్మ జడ్పీ బాలికల హై స్కూల్, సిఎస్‌టిఎస్ ప్రభుత్వ కళాశాలలో నూతనంగా నిర్మించిన రూసా భవనం ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్సీ ల్యాబ్ లను ఎంపీ పుట్ట మహేష్ కుమార్ శనివారం ప్రారంభించారు. ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా సిఎస్ఆర్ ఫండ్స్ నుంచి గర్ల్స్ హై స్కూల్ కు,డిగ్రీ కాలేజీకి 20 కంప్యూటర్లు,ప్రాజెక్టర్,డిజిటల్ బోర్డ్ అందించారు. ఈసందర్భంగా ఎంపి పుట్టా మహేష్ కుమార్ మాట్లాడుతూ యువత స్కిల్స్ కావాలనే ఉద్దేశంతో ఉద్యోగులకు ఉపయోగపడే విధంగా ఆర్టిఫిషియల్ ల్యాబ్ లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. విద్యార్థులు వీటిని వినియోగించుకొని టెక్నాలజీలో రాణించాలన్నారు. డిగ్రీ కళాశాలలో సౌకర్యాలు కల్పనకు సహకరిస్తానని తెలిపారు. డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్‌ప్రసాద్‌బాబు,పట్టణ టిడిపి అధ్యక్షులు కొండ్రెడ్డి కిషోర్, నాయకులు డాక్టర్ దాసరి శ్యామ్ చంద్ర శేషు, తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఓ ఆర్ ఆర్ సి ప్రాజెక్ట్ డైరెక్టర్ నేహా బండారి, అవినాష్ కుమార్,ఓఆర్ఆర్‌సి ప్రాజెక్ట్ మేనేజర్,జడ్పిటిసి పోల్నాటి బాబ్జి,టిడిపి నాయకులు చిట్టిబోయిన రామలింగేశ్వర రావు,మండవ లక్ష్మణరావు, పెనుమర్తి రామ్ కుమార్,పరిమి సత్తిపండు,కరుటూరి రమాదేవి,రావూరి కృష్ణ,అల్లూరి రామకృష్ణ,చెరుకూరి శ్రీధర్,దాకారపు కృష్ణ, ముస్తఫా, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## స్వచ్ఛరథం' ప్రారంభించిన ఎమ్మెల్యే పితాని



**వాసవి పెనుగొండ,మేజర్ న్యూస్:** గ్రామాలు పరిశుభ్రంగా ఉంటేనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని ఆచంట నియోజకవర్గ శాసనసభ్యులు పితాని సత్యనారాయణ అన్నారు పెనుగొండ మండల ప్రజాపరిషత్ కార్యాలయం వద్ద కూటమి ప్రభుత్వం చేపట్టిన 'స్వచ్ఛరథం'ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పితాని మాట్లాడుతూ పారిశుధ్య నిర్వహణలో ప్రజలను భాగస్వాములను చేసే ఉద్దేశ్యంతో ఈ వాహనాన్ని అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు. ఈ రథం ప్రతి గ్రామానికి నెలలో రెండు సార్లు వస్తుందని ఆయన వివరించారు. ప్రజలు తమ ఇళ్లలోని పాత సామాన్లు, ప్లాస్టిక్ వ్యర్థాలను ఈ రథానికి అప్పగించి,బదులుగా నిత్యావసర వస్తువులను తీసుకోవచ్చని సూచించారు. గ్రామాల్లో పారిశుధ్యాన్ని మెరుగుపరచడం ద్వారా వ్యాధులను అరికట్టవచ్చని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెనుగొండ గ్రామ సర్పంచ్ నక్క శ్యామల సోని ,మండల అభివృద్ధిఅధికారి టి. సూర్యనారాయణ మూర్తి,అధికారులు, కూటమి పార్టీల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

### కూటమి పాపం పండింది - నిజం బయటపడింది

– వైస్సార్సీపీ చేనేత విభాగం

జిల్లా అధ్యక్షుడు మల్లికార్జునుడు



**పోడూరు ,మేజం న్యూస్ :** కల్తీ నెయ్యి విషయంలో కూటమి పాపం పండింది  నిజం బయటపడిందని వైస్సార్సీపీ చేనేత విభాగం జిల్లా అధ్యక్షుడు వీరా మల్లికార్జునుడు అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా పోడూరు మండలం రావిపాడులో ఒక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ కల్తీ నెయ్యి వ్యవహారంపై సిట్‌తుదిచార్జిషీట్ను కోర్టుకు సమర్పించిందని . అందులో పవన్, చంద్రబాబులు ఆరోపించినట్లు ఎక్కడా జంతు కొవ్వులు వాడలేదని స్పష్టమైందని ఆయన అన్నారు. హిందూ మనోభావాలు దెబ్బతినెల తిరుమల తిరుపతి దేవస్థానాల ప్రతిష్టను వారు మంటగలిపిన పాపానికి ప్రాయశ్చిత్తం ఏమిటి?అనిఆయన ప్రశ్నించారు. ఈవిధంగా డైవెర్సన్ పాలిటిక్స్‌లో భాగంగా ఏవిధంగా రాజకీయాలను వాడుకున్నారో, ఏవిధంగా అబార్సన్ పాలైనారో ప్రజలు గమనిస్తున్నారని ఆయన విమర్శించారు.

## అప్పడా రిజిస్ట్రేషన్లు నిర్ణీత గడువులోగా నూరు శాతం పూర్తి చేయాలి

– జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**ఉండి,మేజర్ న్యూస్ :** ఉండి ఎంపీడీవో కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి శనివారం ఆకస్మికంగా సందర్శించి ఉండి మండల పరిధిలో జరుగుచున్న అప్సడా రిజిస్ట్రేషన్ల పురోగతిపై సంబంధిత సిబ్బందితో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ  అప్సడా రిజిస్ట్రేషన్లు ప్రక్రియ వేగవంతం చేయాలని, నిర్ణీత గడువులోపుగా నూరు శాతం పూర్తి చేయాలన్నారు. రిజిస్ట్రేషన్ల ప్రక్రియలో ఏమైనా సమస్యలు ఉంటే రెవిన్యూ, మత్స్యశాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి పరిష్కార చర్యలు తీసుకొని రిజిస్ట్రేషన్ల ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఉండి మండలంలో 14,475.19 ఎకరాల విస్తీర్ణంలో ఆక్వా సాగు జరుగుతున్నదని, ఇప్పటివరకు 10,582.92 ఎకరాల విస్తీర్ణానికి సంబంధించిన రైతులు అప్సడా రిజిస్ట్రేషన్లను పూర్తి చేసుకోవడం జరిగింది అన్నారు.

మిగిలిన 3,892.22 ఎకరాల విస్తీర్ణంలో రిజిస్ట్రేషన్ల ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత ఫిషరీస్ అసిస్టెంట్లను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంలో ఎంపీడీవో ఎంవిఎస్ఎస్ శ్రీనివాసరావు, ఈవోపీఆర్డి సి వి ఎస్ ఎస్ రెడ్డి, స్వర్ణ గ్రామ, స్వర్ణ అవార్డు అధికారి కే.గోపాలకృష్ణ, సెక్రటరీ సిహెచ్ అనిల్,  ఫిషరీస్ అసిస్టెంట్ టి. భారతి, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## ప్రతిభా స్కూల్ ప్రిన్సిపల్ సరోజా రెడ్డికి మధుర కవి అవార్డు



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** జంగారెడ్డిగూడెం ప్రతిభా స్కూల్ ప్రిన్సిపల్ కాసర లక్ష్మీ సరోజా రెడ్డికి మధురకవి విభాషణ పురస్కారం లభించింది. ఈర్ల సమ్మయ్య రూపొందించిన నూతన లఘు ప్రక్రియ మధురిమలలో ప్రతిభా స్కూల్ ప్రిన్సిపల్ లక్ష్మీ సరోజా రెడ్డి 500కు పైగా మధురిమలు రచించి మేఘనా సహిత కళావేదిక నుండి మధురకవి విభూషణ పురస్కారాన్నిచే జిక్కించుకున్నారు. 4లైన్ల ఈ లఘు ప్రక్రియలో అత్యంత ప్రతిభ కనబరిచినందుకు చాలామంది కవులు,పుర ప్రముఖులు అభినందించారు. శనివారం ప్రతిభ స్కూల్ యాజమాన్యం,ఉపాధ్యాయ సిబ్బంది, తదితరులు ఆమెకు అభినందనలు తెలిపారు.

## పితాని వెంకట్ ప్రోత్సాహంతో యువతకు ఉచిత సాఫ్ట్‌వేర్ శిక్షణ



**వాసవి పెనుగొండ, మేజర్ న్యూస్:** ఆచంట నియోజకవర్గ శాసన సభ్యులు పితాని సత్య నారాయణ కుమారుడు పితాని వెంకట్ ప్రోత్సాహంతో సెంట్రల్ గవర్నమెంట ఇన్‌స్టిట్యూషన్ (ఏలూరు) ఆధ్వర్యంలో నిరుద్యోగ గ్రామీణ యువత కోసం ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. పెనుగొండ గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ నక్కా శ్యామలా సోనీ అధ్యక్షతన శనివారం ఈ కార్యక్రమం జరిగిందని ఎంపికైన నిరుద్యోగ యువతకు 2 నెలల పాటు ఉచితంగా సాఫ్ట్‌వేర్ ట్రైనింగ్ ఇస్తారని శిక్షణ పూర్తి చేసుకున్న వారికి కేంద్ర ప్రభుత్వం జారీ చేసే సర్టిఫికేట్‌లతో పాటు ఉద్యోగ అవకాశాలు కూడా కల్పిస్తారని అన్నారు. ఈ కార్యక్రమానికి సుమారు 200 మంది నిరుద్యోగులు హాజరుకాగా వారిలో 120 మందిని శిక్షణ కోసం ఎంపిక చేశారు. గ్రామంలోని నిరుద్యోగులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పెనుగొండ సర్పంచ్ నక్క శ్యామల సోనీ సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి టీ.వెంకటకృష్ణారెడ్డి,పంచాయతీ సిబ్బంది,నిరుద్యోగ యువత పాల్గొన్నారు.

## రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తున్న మంత్రి నారా లోకేష్



**కైకలూరు,మేజర్ న్యూస్,** టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి రాష్ట్ర ఐటి విద్యాశాఖ మంత్రి యువ కెరటం నారా లోకేష్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని కైకలూరులోని కన్యకా పరమేశ్వరి కళ్యాణమండపం నందు టిడిపి నాయకులు ఘనంగా నిర్వహించారు. పార్టీ నాయకులతో కలిసి కైకలూరు మండల మహిళ శీలం కృష్ణవేణి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యువత పెద్ద ఎత్తున పాల్గొని కేక్ కట్ చేసి నారా లోకేష్ కి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా రెడ్ క్రాస్ సంస్థ సహకారంతో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణవేణి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో ప్రముఖ పాత్ర పోషిస్తూ ప్రభుత్వం ద్వారా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించటంలో తనదైన ముద్ర వేస్తున్న యువ నేత నారా లోకేష్ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు వర్ధిల్లు ప్రజలకు మెరుగైన సేవ చేయాలని మంత్రికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి - సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత





### - ఎంపి పుట్టా మహేష్, టిడిపి జిల్లా అధ్యక్షులు,ఎమ్మెల్యే బడేటి చంటి

**ఏలూరు,మేజర్ న్యూస్ :** అభివృద్ధి – సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత నిస్తోందని ఎంపి పుట్టా మహేష్ కుమార్, తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే బడేటి చంటి పేర్కొన్నారు. అందుకు అవసరమైన నిధుల కేటాయింపుపై కూడా ప్రత్యేక దృష్టిసారిస్తూ వస్తున్నామని వారు స్పష్టం చేశారు. ఏలూరు 1వ డివిజన్‌లోని నల్లదిబ్బ ప్రాంతంలో సుమారు 65లక్షల రూపాయల నిధులతో నూతనంగా నిర్మించనున్న రోడ్డు నిర్మాణ పనులకు ఎంపి పుట్టా మహేష్ కుమార్, టిడిపి జిల్లా అధ్యక్షులు,ఎమ్మెల్యే బడేటి చంటి శంకుస్థాపన చేశారు. తొలుత శంకుస్థాపనా కార్యక్రమానికి విచ్చేసిన ఎంపి, ఎమ్మెల్యేకు స్థానిక నాయకులు అపూర్వ స్వాగతం పలికారు. అనంతరం భూమిపూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపి పుట్టా మహేష్ కుమార్ మాట్లాడుతూ ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గంలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలకు తనసహకారం పూర్తిస్థాయిలో ఉంటుందన్నారు. ఈ విషయంలో నిరంతరం తపన పడే ఎమ్మెల్యే చంటి,అభివృద్ధి పనులను పూర్తిచేసేందుకు కూడా అదేస్థాయిలో చొరవ చూపిస్తూ ఉంటారని ప్రశంసించారు. నల్లదిబ్బ ప్రాంతంలో చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులు మరో రెండు నెలల్లో పూర్తిచేసేలా అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు ఆయన స్పష్టం చేశారు. ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ ఎంపి పుట్టాను ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ ప్రజలెప్పుడూ తమ సొంత మనిషిగా భావించారని, అదే అభిమానంతో గత సార్వత్రిక ఎన్నికల్లో అత్యధిక మెజార్టీని ఇచ్చారంటూ వ్యాఖ్యానించారు. అదేవిధంగా ఎంపి పుట్టా మహేష్ కూడా అదే కృతజ్ఞతా భావంతో నియోజకవర్గాభివృద్ధిపై ప్రత్యేక దృష్టిసారించారని, రోడ్ల అభివృద్ధికి తనవంతుగా పెద్దమొత్తంలో నిధులు కేటాయిస్తున్నారంటూ ఎమ్మెల్యే ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా జిల్లా గ్రంథాలయ భవనం అభివృద్ధికి ఎంపి పుట్టా చూపిస్తోన్న శ్రద్ధ ఆయన చిత్తశుద్ధికి తార్కాణమని ఎమ్మెల్యే చంటి ప్రశంసించారు. అలాగే రానున్న రోజుల్లో మరో కోటి రూపాయల నిధులను రోడ్ల అభివృద్ధికి కేటాయించాలని ఇదేసమయంలో ఆయన ఎంపిని కోరారు. ఆర్టీసి విజయవాడ జోన్ -2 చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రహదారులఅభివృద్ధికి ప్రత్యేక దృష్టిసారించిందని వెల్లడించారు. ఆదిశగా ఎంపి పుట్టా, ఎమ్మెల్యే బడేటిలు అభివృద్ధి కార్యక్రమాలను పరుగులు పెట్టిస్తున్నారని ప్రశంసించారు. కార్యక్రమంలో రాష్ట్ర మాలల ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి ఆంజనేయులు, ఈడా చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, డిప్యూటి మేయర్ కర్రి శ్రీనివాస్, నగర పార్టీ అధ్యక్షులు చోడే వెంకటరత్నం, కార్యదర్శి రెడ్డి నాగరాజు, క్లస్టర్ ఇంచార్జ్ అమరావతి అశోక్, కో క్లస్టర్ ఇంచార్జ్ మేడపల్లి ఏసు,1వ డివిజన్ ఇంచార్జ్ తీయాల రవి ప్రసాద్, కో ఇన్చార్జ్ కోడెలు చంటి,2వ డివిజన్ కార్పొరేటర్ జున్నూరు కనక నరసింహారావు,2వ డివిజన్ ఇంచార్జ్ నాగులపల్లి గంగాధర్ రావు, కో ఇన్చార్జ్ లంకలపల్లి సతీష్,నాయకులుబొద్దానిశ్రీనివాస్, నోడగానిసురేష్, కిల్లి జ్యోతి, సంకాబత్తుల సతీష్ ,బావిశెట్టి నందు, సంకాబత్తుల నాగరాజు, ఆర్నేపల్లి తిరుపతి,పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా యువతకు అవగాహన

### - ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి : జిల్లా కలెక్టర్





**భీమవరం,మేజర్ న్యూస్ :** జాతీయ రహదారి భద్రత మహోత్సవం 2026 సందర్భంగా శనివారం భీమవరం పాత బస్టాండ్ వద్ద నుండి జిల్లా రవాణా, పోలీస్ శాఖల ఆధ్వర్యంలో ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు, వివిధ కళాశాలల వాహనాల డ్రైవర్లు, ప్రజలతో నిర్వహించిన వాక్ థాన్ ర్యాలీని శనివారం జిల్లా కలెక్టర్ నాగరాణి జెండా ఊపి ప్రారంభించారు. ఈ వాక్ థాన్ ర్యాలీలో అడిషనల్ ఎస్పీ వి.బీమారావు, జిల్లా రవాణా శాఖ అధికారి కె.ఎస్.ఎం.వి కృష్ణారావు, డి.ఎస్.పి రఘువీర్ విష్ణు, ఆర్డిఓ కె. ప్రవీణ్ కుమార్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రహదారి భద్రత మన అందరి బాధ్యత అన్నారు. ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలను తప్పనిసరిగా పాటించాలన్నారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా వాహనాలు నడిపేటప్పుడు అత్యంత అప్రమత్తతతో ఉండాలన్నారు. మానవ తప్పిదాల వల్లే ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, ప్రతి ఒక్కరు రోడ్డు నిబంధనలు పాటించాలన్నారు.

గత సంవత్సరం రోడ్డు ప్రమాదాలలో 86 మంది చనిపోవడం చాలా బాధాకరమన్నారు. ఒక కుటుంబంలో వ్యక్తి చనిపోతే ఆ కుటుంబానికి తీరని నష్టమన్నారు. పాత బస్టాండ్ నుండి ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాల వద్దకు ర్యాలీ చేరుకున్న అనంతరం ఇంజనీరింగ్ కళాశాల ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఇంజనీరింగ్ కళాశాల ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు హై ఎండ్ టెక్నాలజీతో రూపొందించిన హెల్మెట్ పరిశీలించి, పని చేయు విధానాన్ని డెమో ద్వారా వివరించిన విద్యార్థులను జిల్లా కలెక్టర్ అభినందించారు.

రోడ్ భద్రత మాసోత్సవాలు సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీలలో గెలుపొందిన వారికి ప్రశంసా పత్రాలు, వివిధ కళాశాలల వాహనాల డ్రైవర్లకు కళ్ళజోళ్ళు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి కె.ఎస్ ఎంవి కృష్ణ రావు, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి బి. శ్రీనివాసరావు, మోటర్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ కె.ఎస్.యన్ ప్రసాద్, అసిస్టెంట్ మోటార్ వెహికల్స్ ఎస్‌వివి సత్యనారాయణ, పీ.నరేంద్ర బాబు, ఏ సత్య ఫణి తేజ, పోలీస్, ట్రాఫిక్ సిబ్బంది, కళాశాలల వాహనాల డ్రైవర్లు, ప్రజలు, తదితరులు ఉన్నారు.

# కూటమి ప్రభుత్వంలో రోడ్లు నిర్మాణానికి అధిక ప్రాధాన్యత

### - రూ.5.50 కోట్లు నిధులతో రోడ్లకు శ్రీకారం : ఎమ్మెల్యే 'ఆరిమిల్లి '





**తణుకు,మేజర్ న్యూస్ :** గత వైసీపీ ప్రభుత్వ హయాంలో నిర్మాణం రోడ్లు నిర్లక్ష్యం చేస్తే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రోడ్లు నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించిందని తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. శనివారం తణుకు మండలం ముద్దాపురం గ్రామంలో దువ్వ- ఆరుళ్ల మధ్య 7.50 కిలోమీటర్లకు సంబంధించి రూ. 5.50 కోట్లు వ్యయంతో వివిధ ఆర్ అండ్ బి రోడ్డు నిర్మాణానికి శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే రాధాకృష్ణ మాట్లాడారు. 2014 19 కాలంలో రూ.5.50 కోట్లు వ్యయంతో రోడ్లు నిర్మాణానికి నిధులు మంజూరు చేయిస్తే తదనంతరం వచ్చిన వైసిపి ప్రభుత్వం రద్దు చేసిందని ఆరోపించారు.

తిరిగి 2019 నుంచి 24 వరకు మధ్యకాలంలో పూర్తిస్థాయిలో రోడ్లు నిర్లక్ష్యం చేశారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రోడ్లు నిర్మాణంపై దృష్టి సారించామని చెప్పారు. ఇందులో భాగంగా తణుకు నియోజకవర్గంలో రోడ్లు నిర్మాణం చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసికెళ్లామని అన్నారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన సీఎం చంద్రబాబు నిధులు కేటాయించినట్లు తెలిపారు. ముద్దాపురం గ్రామానికి చెందిన మాజీ ఎమ్మెల్యే ముళ్ళపూడి వెంకటకృష్ణారావు గ్రామ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని కొనియాడారు. డ్రైనేజీ సమస్య పరిష్కరించడంతోపాటు ఇంటింటికి తాగునీరు అందించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ముళ్ళపూడి వెంకటకృష్ణా రావు తోపాటు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాల యువత క్రీడల వైపు పయనించాలి

### - క్రికెట్ ఆడి ప్రారంభించిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు





**జీలుగుమిల్లి, మేజర్ న్యూస్:** గ్రామీణ ప్రాంతాలలో ఉన్న యువత క్రీడల వైపు పైనించాలని పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు పిలుపునిచ్చారు. మండలంలోని పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల గ్రామాలైన తూటికుంట,కొరుటూరు పంచాయతీల పరిధిలోని గ్రామాలకు మండల కూటమి అధ్యక్షుల సహకారంతో నిర్వహిస్తున్న మెగా క్రికెట్ టోర్నమెంట్‌ను ఎమ్మెల్యే చిర్రి బాలరాజు రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. మైదానంలోకి దిగి ఎమ్మెల్యే చిర్రి బాలరాజు క్రికెట్ ఆడి యువతను ఉత్సాహపరిచారు. ఆయన ఆటను చూసిన క్రీడాకారులు,ప్రేక్షకులు ఉత్సాహంతో చప్పట్లతో అభినందించారు.

ఎమ్మెల్యే బాలరాజు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో యువత క్రీడల వైపు దృష్టి సారించడం ఆనందకరమని, ఇలాంటి క్రీడా కార్యక్రమాలు యువతలో క్రమశిక్షణ, ఐక్యత, ఆరోగ్యాన్ని పెంపొందిస్తాయని అన్నారు. భవిష్యత్తులో కూడా నియోజకవర్గంలో క్రీడలకు పూర్తి ప్రోత్సాహం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల ప్రెసిడెంట్ పసుపులేటి రాము,బీజేపీ మండల ప్రెసిడెంట్ గుడ్ల రాంబాబు,చాట్రాతి ప్రసాద్, కొండపల్లి ప్రసాద్, ప్రసాద్ రెడ్డి, పోసి రెడ్డి, నాలి శ్రీనివాస్,తోట బాలు,గూడెల్లి లక్ష్మీనారాయణ, సిరిబత్తుల మధు, కోలా మధు, పాలొజి దుర్గా ప్రసాద్, సర్పంచ్‌లు,కూటమి నాయకులు, క్రీడాకారులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# దూడను చంపిన పెద్ద పులి - ఏజెన్సీని వణికిస్తున్న వైనం



– ఆరు దాటితే బయట కనపడని జనం

**బుట్టాయిగూడెం,మేజర్ న్యూస్:** తెల్లవారితే భయం. పెద్దపులి వేటి మీద దాడి చేసిందో ఎవరికి ఎక్కడ కనపడిందోనని తెలుసుకునే ఆత్రుత. గత రెండు రోజుల నుండి ఏజెన్సీ ప్రాంతంలో ప్రజలకు కంటి మీద కునుకు లేకుండా చేస్తుంది. శుక్రవారం రాత్రి సుమారు 12 గంటల సమయంలో నాగుల గూడెం గ్రామ సమీపంలో రోడ్డు దాటుతుండగా చూసామంటూ కారులో వెళుతున్న ప్రయాణికులు చెబుతున్నారు. తెల్లవారేసరికి కోట నాగవరం గ్రామ సమీపంలో పెద్దపులి దూడపిల్లను చంపినట్లు గుర్తించారు. అక్కడనుండి తాడితోట గ్రామ సమీపానికి చేరుకుందని ఉదయం పుకార్లు వచ్చాయి. ఏ రోజు ఎక్కడ ఉంటుందో తెలియక ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. ప్రస్తుతం కోట నాగవరం,ఇప్పలపాడు,కాకుల వారి గూడెం, మర్రిగూడెం ఈ ప్రాంతాల మధ్యలో ఉండవచ్చని అధికారులు భావిస్తున్నారు. ప్రస్తుతం పొలాల్లో ఉన్న ఆవులను దూడలపై దాడి చేసిన పెద్దపులి మనుషులపై దాడి చేస్తుందేమో నాన్న భయంతో ప్రజలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని బిక్కు బిక్కు మంటూ జీవిస్తున్నారు. ఇటీవలే వివిధ జిల్లాల నుండి బ్యారన్ పొగాకు పనులకు ఎక్కువమంది ప్రజలు తరలివచ్చారు.కొంతమంది బ్యారెన్ల వద్ద గుడారాలు ఏర్పాటు చేసుకోగా మరి కొంతమంది ఊరి చివర్లో నివాస గుడారాలు ఏర్పాటు చేసుకున్నారు. చిన్నపిల్లల నుండి పెద్దల వరకు అక్కడే ఉండటంతో వారి పరిస్థితి ఏమిటోనని భయాందోళన చెందుతున్నారు. అటవీ శాఖ అధికారులు ఎన్ని ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ పులి జాడ దొరక్క సతమతమవుతున్నారు. అటవీ శాఖ అధికారులు ప్రత్యామ్నాయ మార్గాలు వైపు దృష్టి సారించి పులిని పట్టుకొని తమను కాపాడాలని ప్రజలు కోరుకుంటున్నారు.ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. ఎస్సై ఉమామహేశ్వర రావు.. ఏజెన్సీ ప్రాంతంలో పులి సంచరిస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. రాత్రి సమయంలో ఒంటరిగా ఎవరు బయటకు వెళ్ళరాదని పులి కదలికల గురించి ఏదైనా సమాచారం తెలిస్తే పోలీసులకు కానీ అటవీ శాఖ అధికారులకు కానీ తెలియజేయాలని ఆయన కోరారు.

## వైయస్సార్సీపి నేత వడ్డీ రఘురాంకు అభినందనలు



**తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్;** తాడేపల్లిగూడెం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కన్వీనర్ గా వడ్డీ రఘురాం నాయుడు ను ప్రకటించిన సందర్భంగా పలు ప్రాంతాల నుండి నివాసానికి వచ్చి అభినందిస్తున్నారు. ఉంగుటూరు నియోజకర్గశీ కంసాలి గుంట బాబ్జీ ఉంగుటూరు (టియుసి అధ్యక్షులు) సింహాద్రి సత్యనారాయణ (తిమ్మయపాలెంసర్పంచ్) తమ్మిన శ్రీనివాసు (ఎర్ర మెల్లిపాడు సర్పంచ్) గౌతు రాము (నల్లమడు సర్పంచ్) మిద్దె వెంకటేశ్వర రావు (ఎ.గోకవరం సర్పంచ్)మన తాడేపల్లిగూడెం నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇంచార్జ్ వడ్డి రఘురాం నాయుడుని మర్యాద పూర్వకంగా కలిసారు. పార్టీ పరిస్థితులు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చలు జరిపారు. రానున్న కాలంలో జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావడం ఖాయమని నాయకులకు రఘురాం భరోసా ఇచ్చారు.

## వైసిపి మహిళా కమిటీల నియామకం



**పాలకొల్లు, మేజర్ న్యూస్:** పట్టణంలో వైఎస్ఆర్సీపీ నియోజక వర్గం ఇంఛార్జి గుడాల శ్రీ హరి గోపాల రావు ఆధ్వర్యంలో,ఆధ్వర్యంలో మహిళా కమిటీల నియామకం జరిగింది,టౌన్ మహిళా ప్రెసిడెంట్ పెచ్చెట్టి లక్ష్మీ విమల ఆధ్వర్యంలో టౌన్ మహిళా కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మహిళా కమిటీ ఏర్పాటు అనంతరం ఆహ్వానం హోటల్లో విందు ఏర్పాటు చేసిన న్యాయ వాది, వైఎస్ఆర్ సీపీ స్టేట్ మహిళా విభాగం ప్రధాన కార్య దర్శి కాకినాడ జిల్లా మహిళా విభాగం ఇంఛార్జి కర్రా జయ సరిత. వైఎస్ఆర్సీపీ నాయకులు, మాజీ డిసిఎంఎస్ చైర్మన్ ఎడ్ల తాతాజీ ,వైసీపీ పట్టణ అధ్యక్షులు కోరాడ శ్రీనివాసరావు మహిళలు పాల్గొన్నారు,

# పోలీసుల విశ్రాంతి భవనం ప్రారంభం





**ఏలూరు,మేజర్ న్యూస్:** ఫైర్ స్టేషన్ వద్ద నూతన పోలీస్ (మహిళలు, పురుషులు) విశ్రాంతి భవనము ను 65 లక్షల ఎం.పి (లోకల్ ఏరియా డెవలప్మెంట్ స్కీమ్) నిధులతో అత్యాధునిక సౌకర్యాలతో భవిష్యత్తు అవసరాలకు అనుగుణముగా భవన నిర్మాణం.ఏలూరు జిల్లా పోలీసుల సంక్షేమమే లక్ష్యంగా, జిల్లా కేంద్రంలో నిర్మించిన పోలీస్ విశ్రాంతి భవనాన్ని ఏలూరు పార్లమెంట్ సభ్యులు పుట్టా మహేష్ కుమార్ యాదవ్ ఎం.పి నిధులు నుండి 65 లక్షల రూపాయల వెచ్చించి ఈ భవనాన్ని అత్యుత్తమ వసతులతో నిర్మించారు.శనివారం ప్రారంభోత్సవ కార్యక్రమ లో ఎంపీ పుట్టా మహేష్ కుమార్ యాదవ్,ఏలూరు రేంజ్ ఐజీ జి.వి.జి. అశోక్ కుమార్,జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్,ఎమ్మెల్యే బడేటి చంటి, విజయవాడ ఆర్టీసీ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు ,జిల్లా పరిషత్ చైర్మన్ గంటా పద్మశ్రీ సంయుక్తంగా రిబ్బన్ కట్ చేసి భవనాన్ని ప్రారంభించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి విధుల నిమిత్తం ఏలూరు వచ్చే పోలీస్ సిబ్బందికి ,అధికారులకు ఈ విశ్రాంతి గృహం ఎంతో సౌకర్యవం తంగా ఉంటుంది.ఎంపీ మాట్లాడుతూ ప్రజల కోసం అంకిత భావంతో పనిచే స్తున్న పోలీసుల కోసం తన వంతు సహాయంగా ఎం.పి ల్యాండ్ నిధులను కేటాయించి ఈ భవన నిర్మాణానికి ఎంపీ ల్యాండ్ నిధుల 64 లక్షల రూపా యలను మంజూరు చేయించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణానికి సహకరించినటు వంటిఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె పణి భూషణ ,డిప్యూటీ ఇంజనీర్ వి సుధాకర్ ,భవన కాంట్రాక్టర్ శాఖని దుస్సాలువ తో సత్కరించిన ఏలూరు జిల్లా పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు ఆర్ నాగేశ్వరరావు.ఎంపీ పుట్టా మహేష్ కుమార్ యాదవ్ భవన నిర్మాణానికి సహకరించడం పై పోలీసు యంత్రాంగం హర్షం వ్యక్తం చేస్తూ వారికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమములో అదనపు ఎస్పీ అడ్మిన్ ఎన్ సూర్య చంద్ర రావు,ఏఆర్ అదనపు ఎస్పీ జి. మునిరాజా, డీఎస్పీ డి.శ్రావణ్ కుమార్, ఏఆర్ డీఎస్పీ చంద్రశేఖర్, ఆర్ఐ సతీష్, ఏలూరు 1, 2, 3 టౌన్ ఇన్స్పెక్టర్లు సత్యనారా యణ,అశోక్ కుమార్, కోటేశ్వ రరావు, ఏలూరు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ లక్ష్మణ రావు ,పెదవేగి ఇన్స్పెక్టర్ సిహెచ్ రాజశేఖర్ ,జిల్లా పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు ఆర్. నాగేశ్వరరావు పెద్ద సంఖ్యలో సిబ్బంది పాల్గొన్నారు.

## పదవ తరగతి స్టడీ మెటీరియల్ ఆవిష్కరనించిన ఎంఈవో హేబేలు



**ఆగిరిపల్లి,మేజర్ న్యూస్:** మండల విద్యశాఖా దికారి1ఎస్ హేబేలు ఆధ్వర్యంలో శనివారం పదవ తరగతి విద్యార్ధులకు ఎంతో ఉపయోగకరమైన డిపిఆర్టీయూ స్టడీ మెటీరియల్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎంఈవో -1 మాట్లాడుతూ పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు, ముఖ్యంగా సి ,డి గ్రేడ్ విద్యార్థులకు ఈ మెటీరియల్ చాలా ఉపయోగపడు తుందనీ, ఈ మెటీరియల్ ను మండలం లోని అన్ని హైస్కూల్స్ కి టీచర్ కాపీలుగా డిపిఆర్టీయూ అందిస్తున్న వారికి అభినందనలు తెలియ జేశారు.ఈ కార్యక్రమంలో డిపిఆర్టీయూ మండల గౌరవ అధ్యక్షురాలు బివిఎస్ లక్ష్మి,అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి నాగరాజు, కే వంశీ వశిష్ట ,మహిళా కార్యదర్శి ఎం సుహాసిని,ఆర్థిక కార్యదర్శి ఎం వేలాద్రి తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థులు చదువుతో పాటు సాంప్రదాయాలను గౌరవించాలి

### – మానస ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ రవీంద్ర కుమార్





**భీమడోలు,మేజర్ న్యూస్ :** విద్యార్థులు చదువు పట్ల ఆసక్తిని కనపర్చటంతో పాటు, సాంప్రదాయాలు ,సంస్కృతిని గౌరవిం చాలని భీమడోలు మానస ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ యలమర్తి రవీంద్ర కుమార్ కోరారు. ఆయన ఆధ్వర్యంలో విద్యార్థులు శుక్రవారం పాఠశాల ఆవరణలో శ్రీ పంచమి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. విద్య, జ్ఞానాలను అందించే సరస్వతి దేవికి ప్రత్యేక పూజలు చేశారు.ఈ నేపథ్యంలో విద్యార్థులు తమ విద్యా సామాగ్రిని పూజలో ఉంచారు. పబ్లిక్ పరీక్షలకు హాజరుకానున్న పదవ తరగతి విద్యార్థులు తాము పరీక్షలకు వినియోగించే విద్యా సామాగ్రికి పాఠశాల కరస్పాండెంట్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం కరస్పాండెంట్ మాట్లాడుతూ విద్య ద్వారా జ్ఞానం ,విజ్ఞానం, ఉత్తమ స్థాయి గుర్తింపు లభిస్తాయని తెలిపారు. ఆపైన పాఠశాలలో చదువుతున్న వేలాది మంది విద్యార్థులకు శ్రీ పంచమి శుభాకాంక్షలు తెలియజేస్తూ కరస్పాండెంట్ పెన్నులు ,పుస్తకాలు విద్యాసామాగ్రి పంపిణీ చేశారు. ఇదే క్రమంలో పాఠశాల సిబ్బంది,విద్యార్థులు కరస్పాండెంట్ను సత్కరించారు.

### దివ్యాంగుల పిల్లలకు ఇంటి వద్దనే ప్రత్యేక విద్య



**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్;** తాడేపల్లిగూడెం మండలంలో అతి తీవ్రత అంగవైకల్యం కలిగి పాఠశాలకు రాలేని దివ్యాంగుల పిల్లల ఇంటికి ప్రత్యేక ఉపాధ్యాయుడు ఎస్ కే బాలఈశ్వరయ్య వెళ్లి పిల్లలకు ఇంటి వద్ద నేర్పించవలసిన నైపుణ్యము లపై అవగాహన కల్పించి దివ్యాంగుల పిల్లలకు ప్రత్యేక విద్యను అందిస్తున్నారు.ఈ సందర్భంగా ఈశ్వరయ్య మాట్లాడుతూ ప్రతి శనివారము పిల్లల ఇంటికి వెళ్లి ప్రత్యేక విద్యను అందిస్తామని పిల్లలకు అవసరమైన ఉపకరణాలు, టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్,హోమ్ బేస్డ్ అలవెన్సు, సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం మొదలగు సదుపాయాలు ఉచితంగా దివ్యాంగుల పిల్లలకు సమగ్రశిక్ష వారు కల్పిస్తున్నారని దివ్యాంగుల పిల్లల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. దివ్యాంగుల పిల్లల తల్లిదండ్రులు మాట్లాడుతూ ప్రతి శనివారము ప్రత్యేక ఉపాధ్యాయులు మా ఇంటికి వచ్చి మా పిల్లలకు ప్రత్యేక శిక్షణతో మాకు అవగాహన కల్పిస్తున్నారని అలవెన్సు కూడా అందజేశారని ప్రత్యేక శిక్ష ఇవ్వడం ద్వారా పిల్లల్లో మార్పులు వస్తున్నాయని సమగ్ర శిక్ష వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# శ్రీ అచ్చమ్మ పేరంటాలు ఉత్సవాలు ప్రారంభం





**– ప్రత్యేక పూజలు చేసి ఉత్సవాలను ప్రారంభించిన ఎమ్మెల్యే చింతమనేని**

**దెందులూరు, మేజర్ న్యూస్:** కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా తెలుగు రాష్ట్రాల్లో ప్రఖ్యాతి గాంచిన దెందులూరు మండలం గాలాయగూడెంలోని శ్రీ అచ్చమ్మ పేరంటాలు తల్లి 69వ వార్షిక మహోత్సవాలను శనివారం ఉదయంఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ లాంచనంగా ప్రారంభించారు.. ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన ఆయనకు ఆలయ కమిటీ ,స్థానిక కూటమి నాయకుల ఆధ్వర్యంలో ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు.

అనంతరం అంతరాలయంలోని శ్రీ అచ్చమ్మ పేరంటాల తల్లి అమ్మవారికి ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారు ప్రజలందరినీ కాచి కాపాడాలని కోరుతూ పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఎమ్మెల్యే కు వేద ఆశీర్వచనం అందించి అమ్మవారి తీర్థప్రసాదాలను అందజేశారు.

. ఈ సందర్భంగా జరిగిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ "ప్రఖ్యాతిగాంచిన గాలయగూడెం శ్రీ అచ్చమ్మ తల్లి పేరంటాల ఉత్సవాల్లో పాల్గొనడానికి సుదూర ప్రాంతాల నుంచి వేలాది మంది భక్తులు తరలి రానున్న నేపథ్యంలో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అదేవిధంగా శాంతి భద్రతల అంశంలో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా కమిటీ వారే పూర్తి సమన్వయంతో సమిష్టిగా పనిచేసి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని సూచించారు. అమ్మవారి 69వ వార్షికోత్సవాల్లో భాగంగా ఈనెల 24వ తేదీ నుండి ఫిబ్రవరి ఒకటో తేదీ వరకు ఉత్సవాలు ఘనంగా నిర్వహించేలా కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేయడం అభినందనీయమని, 69 సంవత్సరాలుగా రాజకీయాలకు అతీతంగా ఈ ఉత్సవాలు ఎంతో ప్రశాంతంగా నిర్వహిస్తున్నారని, అయితే కొందరు ఉద్దేశ్య పూర్వకంగా దైవ కార్యక్రమాల్లో సైతం సమస్యలను సృష్టించాలని ప్రయత్నాలు చేస్తూ ఉంటారని అటువంటి వారిపట్ల కమిటీ వారు కూడా అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత అధ్యక్షులు మోతుకూరి నాని, మండల రెవెన్యూ అధికారి బి సుమతి, గాలాయాగూడెం సొసైటీ చైర్మన్ పూజారి వెంకటరత్నం నాయుడు, గ్రామ పార్టీ అధ్యక్షులు పూజారి శ్రీనివాసరావు, మండల బిజెపి అధ్యక్షులు మొండూరు బుజ్జి గోపాల్, జగన్నాధపురం సొసైటీ ఛైర్మన్ డా.పసుమర్తి మధు, జిల్లా బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి ఇప్పిలి వెంకటేశ్వర రావు , కూటమి నాయకు కమ్మ శివరామ కృష్ణ, పర్వతనేని రామకృష్ణ (సీతంపేట), పరసా వెంకటరావు, పెద్దిశెట్టి నాని, సీతారామ్ సహా పలువురు కూటమి నాయకులు, ఆలయా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## పాఠశాల అభివృద్ధికి గ్రామస్తులు భాగస్వామ్యం అభినందనీయం

**– ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్**




**పెదవేగి,మేజర్ న్యూస్ :**పాఠశాల అభివృద్ధిలో గ్రామస్తులు భాగస్వామ్యం కావడం ఎంతో సంతోషదాయకమని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పేర్కొన్నారు. పెదవేగి మండలంలోని న్యాయంపల్లి గ్రామంలో మెయిన్ సెంటర్ లో ఉన్న ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రానికి గ్రామానికి చెందిన దావులూరి శ్రీనివాసరావు, కొమ్మిన సత్తిబాబు,కొమ్మిన రత్న కుమార్ సుమారు లక్ష రూపాయలు విలువ చేసే బల్లలను పాఠశాలకు బహుకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ పాఠశాల చుట్టూ ప్రహరీ గోడ నిర్మించడానికి విద్యాశాఖ అధికారులు చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు. అలాగే గ్రామంలో ఉన్న పాఠశాలకు సహాయ సహకారాలు అందిస్తున్న గ్రామస్తులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు బొప్పన సుధాకర్,మండల టిడిపి అధ్యక్షులు ఈడ్పుగంటి అనిల్ కుమార్, పెదవేగి సొసైటీ అధ్యక్షులు తాత సత్యనారాయణ, తాసిల్దార్ భ్రమరాంబ, ఎంపీడీవో, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతే మన ఆరోగ్యం



**కుక్కునూర్,మేజర్న్యూస్:** ఎంపీడీవోనాగరాజుపరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా ప్రజలంతా ఆరోగ్య జీవనం సాగించవచ్చని పేర్కొన్నారు. కుక్కునూర్ మండలంలో స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర థీమ్ జీరో గ్యాప్ శానిటేషన్ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మూడో శనివారం గ్రామంలో పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బహిరంగ మలమూత్ర విసర్జన మనేధం మరుగుదొడ్లను వాడదామని నినాదంతో గ్రామంలో పెద్దలు సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఎంపీడీవో నాగరాజు గ్రామంలోని సామూహిక మరుగుదొడ్లను పరిశీలించారు అదేవిధంగా ఇంటింటికి వెళ్లి కొన్ని మరుగుదొడ్ల పరిస్థితిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జి.ఎస్ డబ్ల్యు అధికారి సరీపు పంచాయతీ కార్యదర్శి ధర్మ గోవిందు సచివాలయ సిబ్బంది ఎం ఆర్ సి రమేష్ సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది, పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

# అఖిలాంధ్ర దివ్యాంగుల సేవా సమితిచే భోజన ప్లేటు పంపిణీ



**భీమడోలు,మేజర్ న్యూస్ :** బేటికో బచావో- పడావో కార్యక్రమంలో భాగంగా, జాతీయ బాలికా దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థులకు భోజనం ప్లేట్లు, మిఠాయిలు ,బిస్కెట్లు అందజేస్తున్నట్టు, అఖిలాంధ్ర దివ్యాంగుల సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షురాలు ఎం.కృష్ణకుమారి తెలిపారు. సూరప్పగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని జె.ఎం.ఎం.పురం ఆవాస ప్రాంతంలో గల ఎంపిపి ప్రాథమిక పాఠశాల,దానికి అనుబంధంగా పనిచేస్తున్న అంగన్వాడీ కేంద్రానికి చెందిన బాలల సుమారు 40మందికి జాతీయ బాలికా దినోత్సవం పురస్కరించుకొని, భోజనం ప్లేట్లు, ఇతరాలను శనివారం పాఠశాలలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో దాతలుగా వ్యవహరించిన దంపతులు అందజేశారు. భోజనం ప్లేట్లు లేక విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను తమ దృష్టికి తెచ్చిన పాఠశాల ఉపాధ్యాయులు,సామాజిక కార్యకర్త మండే సుధాకర్ విజ్ఞప్తి మేరకు వీటిని అందజేస్తునట్లు దాతలు తెలిపారు. పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహకారం అందజేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎం. నాగభూషణం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సూర్యనారాయణ రాజు, అంగన్వాడీ కార్యకర్తలు బేబీ, ఇంద్ర పాల్గొన్నారు.

## ఉంగుటూరు హైస్కూల్లో న్యాయ విజ్ఞాన సదస్సు



**ఉంగుటూరు,మేజర్ న్యూస్ :** తాడేపల్లిగూడెం మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్,11వ అదనపు జిల్లా చర్చి షేక్ సికిందర్ భాష ఆదేశాల మేరకు ఆధ్వర్యంలో శనివారం ఉంగుటూరు హైస్కూల్లో విద్యార్థులు న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ప్రముఖ న్యాయవాది ఇర్ల మోషే మాట్లాడుతూ బాలిక విద్య ఉపయోగాలు,బాల్య వివాహాల వల్ల నష్టాల గురించి విద్యార్థినిలకు అవగాహన కల్పించారు. గర్భస్థ శిశు నిర్ధారణ పరీక్షలు చట్ట విరుద్ధం అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం రవీంద్ర, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బాలికలకు వ్యాసరచన పోటీలు



**జంగారెడ్డిగూడెం,మేజర్న్యూస్ :** జంగారెడ్డిగూడెం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలో బాలిక దినోత్సవం స్థానిక జడ్పీ గర్ల్స్ హై స్కూల్ నందు శనివారం ఏర్పాటు చేయడంజరిగింది. ఈ కార్యక్రమంలో బాల్య వ్యవహాల నివారణ మహిళా సాధికారత అనే అంశంపై వ్యాసరచన పోటీలు జరిగాయి. ఈపోటీల్లో గెలుపొందిన ఆరుగురు విజేతలుఎ.జ్యోతి ర్మయి,డి.భానుప్రియ,డి.లావణ్య, ఎం.మహా లక్ష్మి, ఎం.దుర్గాభవాని, బి.లాస్యకు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఆక్స్ఫర్డ్ డిక్షనరీలను బహుమతిగా ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ పరిమి బ్యులా,సూపర్వైజర్లు ఎం.విజయ లక్ష్మి,కె.పద్మాజ్యోతి, అంగన్వాడి కార్యకర్తలు,హై స్కూల్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## వాసవి మాత ఆలయంలో రథసప్తమి సందర్భంగా ప్రత్యేక పూజలు



**తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్;** తాడేపల్లిగూడెం ఏలూరురోడ్ లోని వాసవి పంచాయతన క్షేత్రంలో ఉన్న మొట్టమొదటి సూర్యనారాయణ స్వామి ఆలయంలో ఉదయం 6:30 నుండి విశేషా అభిషేకాలు అనంతరం అర్చనలు అత్యంత వైభవంగా జరుగును. అనంతరం 9.30 గంటలకు ఉష ఛాయా సమేత సూర్యనారాయణ స్వామివారి కళ్యాణం బ్రహ్మశ్రీ కొంపెల్ల రామం అర్చకత్వంలో భోగవిల్లి శ్రీనివాస్ దంపతులచే కళ్యాణం అత్యంత వైభవంగా జరుగును.

## కాపు కళ్యాణ మండపం కలయేనా ?



**పాలకొల్లు,మేజర్ న్యూస్:** పాలకొల్లులో కాపుల కళ్యాణ మండపం ప్రతిపాదన ఏళ్లు గడుస్తున్న ఒక కొలిక్కి రాకపోవడంతో ఇటీవల కొందరు నాయకులు సుమారు 60 కార్లలో అమరావతి వెళ్లి జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడును కలిశారు,అయితే కళ్యాణ మండపం పై సానుకూలం గా స్పందించారా మంత్రి లేదా అనేది మీ మాంస నెలకొంది, అన్ని సామాజిక వర్గాలకు కళ్యాణ మండపాలు కూటమి ప్రభుత్వం సహాయ సహకారాలు అందించడం విధి తమే, దీంతో కళ్యాణ మండప నిర్మాణం జరుగుతుందా జరగదానే కాపుల్లో కొంత చర్చనీయాంశాలు మొదలయ్యాయి.

# దేశానికి స్ఫూర్తినిచ్చేలా స్వర్ణాంధ్ర- స్వచ్ఛంద్ర కార్యక్రమాలు





**– బియ్యం సరఫరా వాహనాలను వినియోగంలోకి తీసుకువచ్చే విన్నూత్న ఆలోచన**

**– మంత్రి రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి**

**నూజివీడు,మేజర్‌న్యూస్ :** నూజివీడు మండలం సీతారామపురం గ్రామంలో శనివారం స్వచ్ఛరథాన్ని రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాలశాఖమంత్రి కొలుసుపార్థసారథిలాంఛనంగా ప్రారంభించారు. ఈసందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ దేశం మొత్తం స్ఫూర్తినిచ్చేలా మన ఆంధ్రప్రదేశ్ లో స్వర్ణాంధ్ర- స్వచ్ఛంద్ర కార్యక్రమాలు జరుగుచున్నాయని అన్నారు. గత ప్రభుత్వంలో రేషన్ బియ్యం సరఫరా కోసం వినియోగించే వెహికల్స్ నిరుపయోగంగా ఉండటంతో రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ఆలోచన చేసి స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దుటకు స్వచ్ఛవాహనాలకు రూపకల్పన చెయ్యాలనే ఆలోచన అనుగుణంగా తొలిస్వచ్ఛవాహనాన్ని నూజివీడు మండలానికి అందించామని అన్నారు. రోజుకొక గ్రామం చొప్పున నూజివీడు మండలం అంతా తిరుగుతుందని అన్నారు. అన్ని గ్రామాలు తిరుగుతూ వేస్ట్ మెటీరియల్ కొని దాని ఖరీదుకు సరిపోయే ఇంటి నిత్యవసర సరుకులు, ఫ్యాన్సీ సరుకులు ఇచ్చే విధంగా తిరిగే వాహనాన్ని ప్రారంభించామని అన్నారు. నిరూపయోగంగా ఉన్న వాహనాన్ని ప్రభుత్వం వినూత్నంగా ఆలోచించి స్వచ్ఛగ్రామలుగా తీర్చిదిద్దే విధంగాఈవాహనాన్ని ప్రారంభించామని అన్నారు. ఈ వాహనాన్ని నడిపే డ్రైవరకు రూ 22,500 జీతం ఇచ్చి ప్రభుత్వం ఉపాధి కల్పిస్తుందన్నారు.వేస్ట్ మెటీరియల్ అమ్మగా వచ్చే డబ్బులు కూడా అతనికి అదనపు ఆదాయంగా ఉంటుందన్నారు. ఈ వాహనానికి ప్రజలు అందరూ సహకరించి స్వచ్ఛఆంధ్రాకు తోడ్పడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖలు అధికారులు, ప్రజా ప్రతినిధులు, పట్టణ ప్రముఖులు, కూటమి నాయకులు, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# రూ.5లక్షల విలువైన బంగారు గొలుసు అప్పగించిన హోంగార్డులు



**– నాగేశ్వరరావు,సూర్య సాగర్ నిజాయితీకి ఎస్పీ ఆస్మీ అభినందనలు**

**భీమవరం,మేజర్ న్యూస్ :** పాలకొల్లు పట్టణ పరిధిలో రూ.5 లక్షల విలువైన నాలుగున్నర కాసుల బంగారు గొలుసును మహిళకు తిరిగి అప్పగించిన ఇద్దరు హోంగార్డులను జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి అభినందించారు.యలమంచిలి పోలీస్ స్టేషన్‌లో హోంగార్డుగా పనిచేస్తున్న సిహెచ్. నాగేశ్వరరావు, నరసాపురం డీఎస్పీ కార్యాలయంలో హోంగార్డుగా పనిచేస్తున్న కె. సూర్య సాగర్ శుక్రవారం ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా, వారి ముందు వెళ్తున్న మహిళ మెడ నుంచి బంగారు గొలుసు జారిపడినట్లు గమనించారు.అంతటి విలువైన ఆభరణం కనిపించినా ప్రలోభానికి లోనుకాకుండా వెంటనే మహిళను వెంబడించి వాహనాన్ని ఆపి, గొలుసు జారిపోయిన విషయాన్ని తెలియజేశారు. అనంతరం ఆ బంగారు గొలుసును ఆమెకు సురక్షితంగా అప్పగించారు. గొలుసు తిరిగి లభించడంతో మహిళ ఆనందంతో వారికి కృతజ్ఞతలు తెలిపింది.ఈ ఘటనతో పోలీసులపై ప్రజల్లో విశ్వాసం పెరిగేలా వ్యవహరించిన ఇద్దరు హోంగార్డులకు ఎస్పీ ప్రశంసాపత్రాలు అందజేశారు. అలాగే జనవరి 26 గణతంత్ర దినోత్సవ సందర్భంగా జిల్లా స్థాయి “ఉత్తమ సేవా ప్రశంసా పత్రాల” కోసం వారి పేర్లను నామినేట్ చేస్తున్నట్లు ప్రకటించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్మ్ రిజర్వ్ డీఎస్పీ ఎం.వి.వి సత్యనారాయణ, నరసాపురం సబ్ డివిజన్ డీఎస్పీ జి. శ్రీ వేద, హోంగార్డ్ ఇన్‌చార్జ్ ఆర్ఎస్సై కె. గోపీ కృష్ణతో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రత అనేది నిరంతర ప్రక్రియ





**– ఎంపి పుట్టా మహేష్ ,ఎమ్మెల్యే బడేటి చంటి, రెడ్డి అప్పలనాయుడు**

**ఏలూరు,మేజర్ న్యూస్ :** స్వచ్ఛతే ఆరోగ్య ప్రదాయినీ అని, పరిసరాల పరిశుభ్రత అనేది నిరంతర ప్రక్రియ అని ఎంపి పుట్టా మహేష్ కుమార్ పేర్కొన్నారు. ఇందుకు ప్రతీఒక్కరూ తమవంతుగా సహకారం అందించాలని ఆయన సూచించారు. ఏలూరు సత్రంపాడులోని ఎన్టీ రామారావు విగ్రహం వద్ద శనివారం స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏలూరు ఎంపి పుట్టా మహేష్ కుమార్, ఎమ్మెల్యే బడేటి చంటి, ఆర్టీసి విజయవాడ జోన్ – 2 చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సభకు హాజరైనవారందరితో కార్పొరేషన్ కమిషనర్ భానుప్రతాప్ స్వచ్ఛతపై ప్రతిజ్ఞ చేయించారు.అనంతరం ఎంపి పుట్టా మహేష్ మాట్లాడుతూ ఎవరికి వారు తమ ఇంటిని ఏ విధంగా శుభ్రంగా ఉంచుకుంటారో అదేవిధంగా పరిసరాలను కూడా ఉంచాలన్న స్ఫూర్తితో ముందడుగు వేస్తే స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్ర సాధ్యపడుతుందని పేర్కొన్నారు. ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ సత్రంపాడులో రోడ్ల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని స్థానికులు కోరుతున్నారని, ప్రజా అవసరాలు తీరేవిధంగా రోడ్డు నిర్మాణానికి 25లక్షల రూపాయలు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. అనంతరం పారిశుద్ధ్య నిర్వహణలో అంకితభావంతో విధులు నిర్వర్తించిన ముగ్గురు పారిశుద్ధ్య కార్మికులకు ఎమ్మెల్యే బడేటి చంటి తన సొంత నిధులతో సమకూర్చిన మిక్సీలను అందజేశారు. కార్యక్రమంలో ఈడా చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, డిప్యూటి మేయర్ కర్రి శ్రీనివాస్,నగర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చోడే వెంకటరత్నం,క్లస్టర్ ఇంచార్జ్ ఆర్ఎన్ఆర్ నాగేశ్వరరావు, కో క్లస్టర్ ఇంచార్జ్ ఆర్ఎన్ఆర్ రాజేశ్వరరావు,21వ డివిజన్ ఇంచార్జ్ అట్లూరి రామకృష్ణ,22వ డివిజన్ ఇంచార్జ్ కొండే రాణి నిర్మల కుమారి నాయకులు అన్నపనేని రవికుమార్, వేల్పుల అరుణ, కుమార్, లంకపల్లి మాణిక్యాలరావు, ఏలూరు ఆర్డీవో అచ్యుత అంబరీష్, ఏలూరు అర్బన్ తహశీల్దార్ గాయత్రీ దేవి తదితరులు పాల్గొన్నారు...

# ఇళ్ల మధ్య నిర్మించ తలపెట్టిన సెల్ టవర్ పనులు వెంటనే ఆపాలి



**ఆగిరిపల్లి,మేజర్ న్యూస్:** ఇళ్ల మధ్య నిర్మించ తలపెట్టిన సెల్ టవర్ నిర్మాణ పనులను వెంటనే నిలుపుదల చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి రాజు డిమాండ్ చేశారు. శనివారం నాడు మండల కేంద్రమైన ఆగిరిపల్లి లోని షాదీ ఖానా సమీపంలో నివాసాల మధ్య నిర్మించ తలపెట్టిన సెల్ టవర్ నిర్మాణ ప్రాంతాన్ని సిపిఎం బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా నివాస ప్రాంతాల మహిళలు గతంలో ఇక్కడ సెల్ టవర్ ఉండటం వల్ల పిల్లలు పెద్దలు పలు అనారోగ్య సమస్యలు బారిన పడిఇబ్బందులకు గురయ్యామని, సదరు సెల్ టవర్ తొలగించడం జరిగిందని, మరలా తిరిగి ఈ ప్రాంతంలో సెల్ టవర్ నిర్మాణం చేపట్టడాన్ని మేము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని సిపిఎం బృందం ముందు వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ నివాసాల మధ్య నిర్మిస్తున్న సెల్ టవర్ నిర్మాణ పనులను ప్రజల ఆరోగ్య దృష్ట్యా సంబంధిత అధికారులు వెంటనే నిలుపుదల చేయాలని, కోరారు. సెల్ టవర్ నిర్మాణ పనులను సిపిఎం పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ టౌన్ కార్యదర్శి షేక్ జహంగీర్ భాష, సిపిఎం పార్టీ నాయకులు సత్తు కోటేశ్వరరావు, భాష, బషీర్, తదితరులు పాల్గొన్నారు.

# ఓటు విలువ పట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి



**భీమడోలు,మేజర్ న్యూస్ :** ప్రజాస్వామ్యంలో ఓటు విలువ కీలకమని, విద్యార్థులు దీని పట్ల అవగాహన కలిగి ఉండాలని తహసిల్దార్ బి. రమాదేవి కోరారు. 16వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా శనివారం భీమడోలు హై స్కూల్ వేదికగా విద్యార్థులకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. పోటీలను తహసిల్దార్ రమాదేవి పర్యవేక్షించారు. ఈ విషయమై తహసిల్దార్ కు మండల విద్యాధికారి భాస్కర్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మజ సహకరించారు. విద్యార్థులకు ఓటు హక్కు ప్రాధాన్యత తెలియజేసేందుకు నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమంలో భాగంగా ముగ్గుల పోటీలను నిర్వహించామని తహసిల్దార్ తెలిపారు. అనంతరం విద్యార్థులు మానవహారంగా ఏర్పడి,తహసీల్దార్ ఆధ్వర్యంలో ఓటు ప్రాముఖ్యత గురించి వివరిస్తూ ప్రతిజ్ఞ చేశారు.

## పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

## : ఎంపీటీసీ శ్రీనివాస్



**జీలుగుమిల్లి,మేజర్ న్యూస్:** పరిసరాల పరిశుభ్రతను ప్రతి ఒక్కరు పాటిస్తే గ్రామాలు ఆహ్లాదకరంగా ఆరోగ్యవంతంగా మారతాయని ఎంపీటీసీ నాలి శ్రీనివాస్ పేర్కొన్నారు.శనివారం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద పరిసరాల శుభ్రత పై అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్రగా గ్రామాలు మార్చితే ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బుద్ధ జగ్గారావు, ఉప సర్పంచ్ పాలగాని నాగరాజు,పంచాయతీ సెక్రెటరీ కృష్ణ ,ఇంజనీర్ అసిస్టెంట్ సురేష్,టిడిపి బీసీ సెల్ మండల అధ్యక్షులు తోట బాలు, కూటమినాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.